ఈవీఎంల నిర్వహణ

## పూర్తి చేయాలి

■ రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేశ్‌కుమార్

మెదక్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): ఈవీఎంల నిర్వహణను పూర్తి చేయాలని రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేశ్ కుమార్ ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ త్వరలో పార్లమెంట్ ఎన్నికలు రానున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం ఈవీఎంల నిర్వహణ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఈవీఎంలను తనిఖీ చేసి పరిశీలించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని నియోజక వర్గాల వారీగా అవసరమైన ఈవీఎంలు, వీవీ ప్యాట్లను కేటాయించాలన్నారు. ఈవీఎం, వీవీ ప్యాట్‌ల నిర్వహణ కోసం సిబ్బంది కేటాయింపు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈవీఎంలలో సమస్యలుంటే ఈసీఐ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం కలెక్టర్ రాజర్షి మాట్లాడుతూ ఈవీఎంలు, వీవీ ప్యాట్ల కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈసీఐ నిబంధన మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు.

## పోలీస్ యాక్ట్ అమలు

మెదక్ అర్బన్, జనవరి 31: జిల్లాలో శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకొని నెల రోజుల పాటు ఫిబ్రవరి 1 నుంచి 29 వరకు జిల్లావ్యాప్తంగా 30, 30(ఏ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ బాలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.

మెదక్ బార్ అసోసియేషన్

## అధ్యక్షుడు మృతి


జెన్నారెడ్డి(ఫైల్)

మెదక్ అర్బన్, జనవరి 31: మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంట జెన్నారెడ్డి (58) హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో మూత్ర సంబంధిత వ్యాధికి చికిత్స తీసుకుంటుండగా గుండెపోటు వచ్చింది. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. జెన్నారెడ్డిది మేడ్చల్ జిల్లా పుడూర్ గ్రామం. జెన్నారెడ్డి కుటుంబానికి బార్ అసోసియేషన్ న్యాయవాదులు సంతాపం తెలిపారు.

## వెల్దుర్తి ఎస్సైగా నవత

వెల్దుర్తి, జనవరి 31 : వెల్దుర్తి ఎస్సైగా నవత బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న నవత బదిలీపై వెల్దుర్తి ఎస్సైగా వచ్చారు. వెల్దుర్తి ఎస్సైగా పని చేసిన మధుసూదన్‌గౌడ్ మెదక్ ఎస్పీ కార్యాలయానికి బదిలీఅయ్యారు.

హైదరాబాద్‌కు వెళ్లిన

## స్టాఫ్ నర్స్ ఉద్యోగార్థులు

రామాయంపేట, జనవరి 31 : స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్లకు బుధవారం హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. మెదక్ జిల్లాకు చెందిన 186 మంది ఉద్యోగులు హైదరాబాద్‌కు వెళ్లారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT MEDAK**
**O.S. No. 517 OF 2023**
BETWEEN:
Dayam Laxmi
Dayam Ramesh
Dayam Bal Raju
Dayam Shiva Kumar
.....Plaintiffs
AND
1. The Tahsildar, Narsingi Mandal, Medak District.
2. To whom so ever it may concern
.....Respondents/Defendants
**NOTICE**
To
The Public in General
The public in general are hereby noticed that the plaintiffs herein namely 1) Dayam Laxmi W/o. late D. Narsimlu, 2) Dayam Ramesh S/o. late D. Narsimlu, 3) Dayam Bal Raju S/o. late D. Narsimlu, 4) Dayam Shiva Kumar S/o. late D. Narsimlu all resident of has filed a civil suit for declaration vide OS No. 517 of 2023 on the file of Hon'ble Principal Junior Civil Judge Court at Medak are to declare that the plaintiffs as Legal heirs of the deceased late Dayam Narsimlu S/o. Balraju respectively who died on 18-12-2022, by availing all the death benefits in favour of above plaintiffs and compensatory job.
Since the case is coming for hearing on **09-02-2024 for hearing,** all concern and any body having any objection with regard the above declaration suit on the file of the Hon'ble Principal Junior Civil Judge Court at Medak vide O.S. No. 517 of 2023 are to present either by person or through advocate at the concern court on **09-02-2024** by **10.30 AM,** and if no such presence the case will be adjudicated. Hence this notice.
**// BY THE ORDERS OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDAK//**
Sd/- **(D. NANDU N[illegible]), Advocate**
**COUNSEL FOR PLAINTIFFS**
Place: Medak, Date: 30-01-2024

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
**WANTED**
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


హవేళీఘనపూర్ మండల సర్పంచ్‌లతో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి


సర్పంచ్‌లను సన్మానిస్తున్న జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, ఎంపీపీ యమున

# పదవులు కాదు.. అభివృద్ధే శాశ్వతం

■ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి
■ గ్రామాభివృద్ధిలో సర్పంచ్ సేవలు అభినందనీయం

మెదక్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): గ్రామాల సమగ్రాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన సర్పంచ్‌లు అభినందనీయులని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎంపీపీ శేరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హవేళీఘనపూర్ మండల సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్సీ శేరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో రూపుదిద్దిన అనేక పథకాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నంలో సఫలీకృతులై, సర్పంచ్‌లు ప్రజల మన్ననలు పొందాలన్నారు. గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపు యార్డులు, రోజువారీగా చెత్త సేకరణ, ఇంటింటికీ భగీరథ తాగు నీరు తదితర కార్యక్రమాలతో సర్పంచులు ప్రజల ఆదరాభిమానాలు సంపాదించుకున్నారన్నారు. పదవీకాలం పూర్తయిందని ఆలోచించకుండా నిరంతరం ప్రజా సేవలో ఉండాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో సర్పంచ్‌లు చేసిన కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఎమ్మెల్సీగా పదవీ కాలంలో గ్రామాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం అందిస్తామన్నారు. హవేళీఘనపూర్ మండలాన్ని జిల్లాలోనే మోడల్‌గా తీర్చిదిద్దడానికి అందరం సమష్టిగా కృషి చేద్దామన్నారు. ఎంపీపీ శేరి నారాయణరెడ్డి మాట్లాడుతూ సర్పంచులు తమ పదవీకాలంలో తనకు అన్ని విధాలుగా సహకరించారన్నారు మండలంలోని సర్పంచ్ లందరినీ ఎమ్మెల్సీ ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ సుజాత శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌లు నోముల సవితాశ్రీకాంత్, దేవగౌడ్, మహిపాల్‌రెడ్డి, మూడావత్ తారి జమ్లానాయక్, యామిరెడ్డి, గాండ్ల సుభాష్, సరిత సాయగౌడ్, మన్నె లక్ష్మీనారాయణ, సౌందర్య వినోద్‌కుమార్, కిష్టారెడ్డిగారి రాజేందర్‌రెడ్డి, మూడబోయిన అనురాధ కృష్ణ, చెన్నాగౌడ్, తోనిగండ్ల శీను, జంగారి లక్ష్మి, సాప భాగ్యలక్ష్మీశ్రీనివాస్, కీసరి పద్మ, మామిళ్ల సిద్ధవ్వ, నార్ల సంధ్యారాణీసాయిలు, కేతావత్ రమేశ్, సాధుల శ్వేత, మూడ పెంలి, మూడవత్ యశోద, నిజ్జని లింగం, కాట్రోత్ రేణుక, బోయిని శివమ్మ, మంద శ్రీహరి, కాట్రోత్ కిషన్, ఎంపీటీసీలు గొల్ల రాధా కిషన్, కసిరెడ్డి మాణిక్యరెడ్డి, గజ్జల జ్యోతీప్రవీణ్‌కుమార్, చిట్యాల అర్చనాశ్రీనివాస్, ధరావత్ మంగ్య, బుచ్చన్నగారి స్వప్నాదుర్గారావు, బొజ్జన్నగారి జ్యోతీసిద్ధిరెడ్డి, మూడబోయిన రాజయ్య, మెగావత్ కృష్ణవేణి, కామారెడ్డి డీఎల్పీవో సాయిబాబా, ఎంపీడీవో శ్రీరామ్, ఎంపీవో ప్రవీణ్, ఏఈ సల్మాన్, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కేసీఆర్ ప్రభుత్వంలో అభివృద్ధి

★ జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి

మెదక్ రూరల్, జనవరి 31 : పదవులు ఎవరికీ శాశ్వతం కాదని.. మనం చేసిన అభివృద్ధి పనులే శాశ్వతంగా నిలిచిపోతాయని జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి అన్నారు. మెదక్ ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్‌లకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో ప్రతి గ్రామానికి పల్లె ప్రకృతివనం, డంపింగ్ యార్డ్, వైకుంఠ ధామాలు, చెత్త సేకరణ ట్రాక్టర్, వాటర్ ట్యాంకర్, క్రీడా మైదానం, పంచాయతీ భవనాలను నిర్మించారన్నారు. గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లే కీలకమని, వారి చేసిన అభివృద్ధి పనులు శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. అనంతరం సర్పంచ్‌లను సన్మానించారు. కార్యక్ర మంలో ఎంపీపీ యమునాజయరాంరెడ్డి, వైస్ ఎంపీపీ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీరాములు, సర్పంచ్‌లు వికాస్, నర్సింహు లు, వెంకటేశం, లింగమ్మ, సరోజా మోహన్, లక్ష్మి, ప్రభాకర్, ప్రేమలత, మాధవి, ఎంపీటీసీలు ప్రభాకర్, శ్రీహరితోపాటు అధికారులు పాల్గొన్నారు.

# పాలనలో తనదైన ముద్ర

■ సమర్థవంతంగా అసెంబ్లీ ఎన్నికల విధులు
■ పకడ్బందీగా ఏడుపాయల జాతర
■ ప్రజావాణిలో మార్పులు
■ నేటితో ఏడాది పాలన పూర్తి చేసుకున్న కలెక్టర్ రాజర్షి షా

**ఏడాది పాలన సంతృప్తిగా ఉంది**



జిల్లాలో ఏడాది పాలన సంతృప్తినిచ్చింది. జిల్లాలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చా. దీనితో పాటు వైద్య రంగంలోనూ మార్పులు తీసుకువచ్చానన్న సంతృప్తి ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి జిల్లాలో అమలులో అగ్ర స్థానంలో నిలిపేందుకు కృషిచేస్తున్నాం. దీనికి అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది సహకారం చెప్పలేనిది. - కలెక్టర్ రాజర్షి షా

మెదక్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): ప్రజలకు జవాబుదారీతనాన్ని పెంచాలన్నది ఆయన తపన. 'వ్యవసాయం అంటే ఆయనకు మక్కువ. వైద్యరంగాన్ని అలక్ష్యం చేస్తే ఆగ్రహించే వ్యక్తి. ఈ మూడు రంగాలకు ప్రాధాన్యం ఇస్తూ తనదైన శైలిలో పాలనను కొనసాగిస్తున్నారు కలెక్టర్ రాజర్షి షా. ఆయన మెదక్ జిల్లా బాధ్యతలు చేపట్టి సరిగ్గా నేటికి ఏడాది పూర్తి. ఏడాది కాలంలో ఆయన ప్రత్యేక ముద్ర సంపాదించుకున్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్‌గా మొదటిసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏడాదిలోనే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించగలిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం నమోదులో రాష్ట్రంలోనే మెదక్ జిల్లాకు రెండో స్థానం దక్కిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలను కూడా సమర్థవంతంగా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

**వ్యవసాయ రంగంపై మక్కువ**

కలెక్టర్ రాజర్షి షాకు వ్యవసాయ రంగం అంటే ఎంతో ఆసక్తి. పలుమార్లు రైతులతో మాట్లాడటం గమనార్హం. ప్రతి సమీక్షలోనూ రైతుల గురించి, వారి సంక్షేమానికి కొత్త విధానాలు అవలంబించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. కూరగాయల సాగు, ఆయిల్‌పాం, పాడి పరిశ్రమ, పండ్ల తోటల పెంపకానికి ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు సేంద్రియ పద్ధతులపై రైతులను ప్రోత్సహిస్తున్నారు.

**ప్రజావాణిలో ప్రత్యేకతలు**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో మార్పులు తెచ్చారు. ప్రజలకు ప్రజావాణిలో సౌకర్యాలను ఏర్పాటు చేయించగలిగారు. ప్రజావాణిలో నిత్యం భూవివాదాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో జిల్లాలోని 21 మండలాల తహసీల్దార్లను, ధరణి కంప్యూటర్ ఆపరేటర్లను ప్రజావాణికే రప్పించి అక్కడికక్కడే పరిష్కరించే దిశగా సంస్కరిస్తున్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా ఆదేశిస్తున్నారు.

**విజయవంతంగా ఏడుపాయల జాతర**

కలెక్టర్‌గా రాజర్షి షా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఏడుపాయల వనదుర్గామాత జాతర నిర్వహణను విజయవంతంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి మాసంలో ఏడుపాయల జాతర ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గత ఏడాది ఏడుపాయల జాతరను కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం విజయవంతంగా నిర్వహించింది. జాతరకు తెలంగాణ రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు రానుండడంతో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. మూడు రోజుల జాతర నిర్వహణను దగ్గరుండి పరిశీలించారు. ఈ ఏడాది కూడా ఏడుపాయల జాతరను విజయవంతంగా చేస్తామని కలెక్టర్ తెలిపారు.

**వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేకంగా చర్యలు**

వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. వృద్ధాశ్రమాలకు ఆయన ప్రాధాన్యం కల్పిస్తున్నారు. నర్సాపూర్, మెదక్ పట్టణాల్లో ఎన్జీవో ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహిస్తున్న ఆశ్రమాన్ని సందర్శించి కలెక్టర్ చలించిపోయారు. మెదక్, రామాయంపేట, శివ్వంపేట, నర్సాపూర్‌లో అనాథలు, వృద్ధులు, మతిభ్రమించిన వారికోసం నిర్వహిస్తున్న బాలసదనంను కలెక్టర్ సందర్శించారు.

# మత్స్యకారులు దీక్ష విరమించాలి


దీక్ష శిబిరాన్ని సందర్శించిన మత్స్య శాఖ ఏడీ నరసింహారావు

■ మత్స్యశాఖ ఏడీ నరసింహారావు
■ సమస్యలను పరిష్కరిస్తామని హామీ

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 31: ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకార కుటుంబాలకు ప్రమాదబీమా పరిహారం చెల్లించాలంటూ కలెక్టరేట్ వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మత్స్యకార బాధిత కుటుంబాలతో కలిసి దీక్ష చేపట్టారు. బుధవారం దీక్ష శిబిరాన్ని మత్స్యశాఖ ఏడీ నరసింహరావు సందర్శించి దీక్ష విరమించాలని, బాధిత కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీక్షలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ లచ్చాగౌడ్, మత్స్యకార్మిక కుటుంబాల సభ్యులు సిద్ధమ్మ, నాగమణి, మమత, చిలకమ్మ తదితరులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా

మెదక్ అర్బన్, జనవరి 31 : మెదక్‌లోని తారకరామానగర్ కాలనీకి చెందిన చిన్నారి అనుశ్రీ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, మాస్టర్ మైండ్ పాఠశాలను సీజ్ చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో చిన్నారి కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాల ఎదుట ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న మెదక్ పట్టణ, రూరల్ సీఐ ఘటనా స్థలానికి చేరుకొని ఇందుకు కారకులపై చర్యలు తీసుకుంటామని, ధర్నా విరమించాలని కోరారు. పాఠశాలను సీజ్ చేసేంతవరకు కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. దీంతో డీఈవో రాధాకిషన్ ఎంఈవో నీలకంఠంతో కలిసి అక్కడికి చేరుకున్నారు. విచారణ చేపట్టి నివేదికను ఆర్జేడీకు పంపించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. మంగళవారం సాయంత్రం చిన్నారి మృతి చెందితే పాఠశాల యాజమాన్యం స్పందించకపోవడంతో బుధవారం సాయంత్రం పట్టణ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. డీఎస్పీ ఫణీందర్, సీఐ కల్పించుకొని న్యాయం చేస్తామమని హామీనిచ్చారు. దీంతో అంత్యక్రియలు నిర్వహించడానికి కౌడిపల్లి మండలానికి మృతదేహాన్ని తీసుకెళ్లారు.

# గ్రామపంచాయతీ భవనాల ప్రారంభం

■ బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి
■ సర్పంచ్‌లు అరుణ్‌కుమార్, నరసయ్య

నిజాంపేట/ చిన్నశంకరంపేట, జనవరి 31 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని సర్పంచ్ అరుణ్‌కుమార్ అన్నారు. నిజాంపేట మండలం జడ్చెరువు తండాలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని పాలక వర్గం సభ్యులతో కలిసి సర్పంచ్ బుధవారం ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మంజూరు చేసిన రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించామని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో రామాయంపేట ఏఎంసీ డైరెక్టర్ మంగ్యానాయక్, వార్డు సభ్యులు, తండావాసులు ఉన్నారు.

చిన్నశంకరంపేట మండలంలోని వెంకట్‌రావ్‌పల్లిలో బుధవారం సర్పంచ్ నరసయ్య నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్రోళ్ల పద్మ, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి

■ కలెక్టర్ రాజర్షిషా

మెదక్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): మెదక్ జిల్లాలో అప్ గ్రేడ్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో ఐసీడీఎస్, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అప్ గ్రేడ్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టరు రమేశ్, డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, పంచాయతీరాజ్ ఈఈ నర్సింహులు, డీఈ పాండు రంగారెడ్డి, మెప్మా పీడీ ఇందిర, ఐసీడీఎస్ సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

# ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే


నాయిని జలాల్‌పూర్‌కు చెందిన బాధితుడికి ఎల్వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

కొల్చారం, జనవరి 31: మండలంలోని నాయిన్ జలాల్‌పూర్ గ్రామానికి చెందిన సత్యనారాయణగౌడ్‌కు రూ.75 వేల సీఎం ఆర్‌ఎఫ్ ఎల్వోసీని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి బుధవారం అందజేశారు. సత్యనారాయణగౌడ్‌కు అత్యవసర శస్త్ర చికిత్స కోసం ఎల్వోసీని సీఎం సహాయనిధి ద్వారా అందజేసినట్లు తెలిపారు. బుధవారం బాధితుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సునీతారెడ్డి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిన్నరాయన్న, వెంకటనర్సింహులు, దాసు రాములు తదితరులు ఉన్నారు.

# ఆలయాల నిర్మాణానికి సహకరించాలి


కొల్చారంలోని వీరభద్ర దేవాలయంలో మాట్లాడుతున్న మాధవానందస్వామి

కొల్చారం, జనవరి 31 : ఆలయాల పునర్నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని రంగంపేట మాధవానంద ఆశ్రమ పీఠాధిపతి మాధవానందసరస్వతీ స్వామి అన్నారు. కొల్చారంలో నిర్మిస్తున్న వేంకటేశ్వర, పెద్దమ్మ తల్లి దేవాలయాలను పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు. రేణుకాఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భద్రకాళి సహిత వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కొల్చారం గ్రామానికి చెందిన పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**నల్లపోచమ్మ ఆలయంలో లక్ష పుష్పార్చన**


నర్సాపూర్, జనవరి 31: నర్సాపూర్‌లోని శీతలమాత నల్లపోచమ్మ ఆలయ 8వ వార్షికోత్సవంలో భాగంగా లక్ష పుష్పార్చన చేపట్టారు. ఆలయాన్ని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానందస్వామి సందర్శించి వేద పండితుడు హరిప్రసాద్ శర్మ బృందం ఆధ్వర్యంలో అమ్మవారికి లక్ష పుష్పార్చన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జన్మల కంటే మానవ జన్మ ఉత్తమమైనదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, కౌన్సెలర్లు తదితరులు పాల్గొన్నారు.


# అంబేద్కర్, బీజేఆర్ ఆశయాలు సాధించాలి

చిన్నశంకరంపేట/ నిజాంపేట, జనవరి 31 : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని రామాయంపేట సీఐ వెంకటేశ్ సూచించారు. బుధవారం చిన్నశంకరంపేట మండలం కామారం గ్రామంలో సర్పంచ్ పూలపల్లి యాదగిరియాదవ్ సహకారంతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలలాధ్యక్షుడు రాజు, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నేత మాసాయిపేట యాదగిరి, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మాధవి, బీఆర్ఎస్ నేత స్వామి ఎమ్మార్పీఎస్ నాయకులు మురళి మాదిగ, రాజు మాదిగ, నర్సింహులు మాదిగ, సత్యనారాయణ, వెంకటి, డప్పు నర్సింహులు పాల్గొన్నారు.

**నందిగామలో బీజేఆర్ విగ్రహావిష్కరణ**

నిజాంపేట మండలంలోని నందిగామలో జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఎంపీపీ సిద్ధిరాములు, సర్పంచ్ ప్రీతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజం, ఎంపీటీసీ సురేశ్, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్, కార్యదర్శి అరిఫ్ హుస్సేన్, ఏఈవో కావేరి, పీఏసీఎస్ చైర్మన్లు బాపురెడ్డి, చంద్రం, డైరెక్టర్ అబ్దుల్‌అజీజ్, ఎంపీటీసీ సురేశ్, మాజీ ఎంపీపీ సంపత్, మాజీ సర్పంచులు బ్రహ్మచారి, బాలయ్య, తిరుమల ఆలయ కమిటీ డైరెక్టర్ తిర్మలయ్య ఉన్నారు.


చిన్నశంకరంపేట : కామారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ


నిజాంపేట : నందిగామలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ

శివ్వంపేట మండలంలో

## ఎమ్మెల్యే పర్యటన

శివ్వంపేట, జనవరి 31 : శివ్వంపేట మండలంలో బుధవారం ఎమ్మె ల్యే సునీతా లక్ష్మారెడ్డి పర్యటించారు. గోమారం, పెద్దగొట్టిముక్ల, శభాష్‌పల్లి, శివ్వంపేట గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచ్‌లు, జడ్పీటీసీ మహేశ్‌గుప్తాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్పంచ్‌లుగా ఎల్లకాలం గుర్తుండేలా అభివృద్ధి పనులు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీకోఆప్షన్ సభ్యుడు మన్సూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు లావణ్యామాధవరెడ్డి, చంద్రకళా శ్రీశైలంయాదవ్, రంగవల్లి పార్వతీసత్యం, పత్రాల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీలు నర్సింహారెడ్డి, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు పవన్‌గుప్తా, ఉప సర్పంచ్‌లు పద్మావెంకటేశ్, శ్రీనివాస్, నేతలు యాదాగౌడ్, చింత స్వామి ఉన్నారు.

# రూ.6.50 కోట్లతో ఉపాధి పనులు

- డీఆర్డీవో శ్రీనివాస్

చిన్నశంకరంపేట, జనవరి 31: మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకంలో రూ.6.50 కోట్లతో వివిధ పనులు చేపట్టామని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం 13వ విడత సామాజిక తనిఖీ ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. వివిధ గ్రామాల్లో చేపట్టిన పనుల్లో అవకతవకలు జరిగినందున ఈజీఎస్ సిబ్బంది నుంచి లక్ష ఒక వెయ్యి రూపాయలను రికవరీ చేసి, రూ.1500 జరిమానా విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీవో అదనపు అధికారి విరోజా, హెచ్ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, క్యూసీ అధికారి రమాకాంత్, ప్లాంటేషన్ మేనేజర్ శ్రవణ్, ఎస్ఆర్పీ దేవేందర్, ఎంపీడీవో ప్రవీణ్, ఏపీవో వెంకటసాయిగౌడ్, ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు 25 మంది ఎంపిక


రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 31: రాష్ట్ర స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ 9వ చాంపియన్‌షిప్ (అండర్ 8, 10, 12, 14 బాల బాలికలు) పోటీలకు జిల్లాస్థాయిలో ఎంపికలు బుధవారం జరిగాయి. జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లాలోని నలుమూలల నుంచి 280 మంది బాలిబాలికలు వచ్చారు. ఇందులో అత్యున్నత ప్రతిభ కనబర్చిన 25 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెంలో ఫిబ్రవరిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మెదక్ జిల్లా పక్షాన పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్ అందజేశారు. ఈ ఎంపికల్లో మాస్టర్ అథ్లెటిక్స్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్, పీఈటీలు సుమన్, చంటి, మమత, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి సుభాష్‌చంద్రబోస్ పాల్గొన్నారు.

**నారాయణపూర్ విద్యార్థుల ఎంపిక**

నర్సాపూర్, జనవరి 31 : మండలంలోని నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన పి.వరుణిక, పి.లాస్య రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థినులను ఎంఈవో బుచ్చానాయక్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ జాదవ్ అభినందించారు.

# ముగిసిన చెకుముఖి పోటీలు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 31: హవేళీ ఘనపూర్ మండలంలోని ఉన్నత పాఠశాలలకు చెందిన 8, 9, 10వ తరగతి విద్యార్థులకు కూచన్‌పల్లి పాఠశాలలో బుధవారం మండలస్థాయి చెకుముఖి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు దేవ్లా మాట్లాడుతూ సమాజంలోని మూఢ నమ్మకాలను శాస్త్రీయంగా ఆలోచించాలన్నారు. చెకుముఖి పోటీ ల్లో 27 మంది విద్యార్థులు పాల్గొనగా ఇంగ్లిషు మీడియం నుంచి హవేళీఘనపూర్ జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థి రాఘవేందర్, సాత్విక్, అభినేత్రిలకు ప్రథమ బహుమతి, తెలుగు మీడియం నుంచి సర్దన జడ్పీ పాఠశాల విద్యార్థులు శిరీష, భాస్కర్, జె.శిరీష ప్రథమ బహుమతి సాధించారు. విజేతలకు ఫిబ్రవరి 3న నర్సాపూర్‌లో జిల్లాస్థాయి పోటీ నిర్వహిస్తామన్నారు. పోటీల్లో హెచ్ఎం విజయ్‌కుమార్, టీచలు మల్లారెడ్డి, సత్యనారాయణరెడ్డి, సురేశ్, ప్రభు, చంద్రకాంత్, జాకీర్‌హుస్సేన్, వనజాక్షి ఉన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వంలోనే అభివృద్ధి

చిన్నశంకరంపేట, జనవరి 31 : కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే గణనీయమైన అభివృద్ధి జరిగిందని సర్పంచ్ శ్రీలత తెలిపారు. బుధవారం చందంపేటలో రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని ప్రారంభించారు. అన్నివర్గాల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేశానని తెలిపారు. గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివకుమార్, ఉపసర్పంచ్ సత్యనారాయణ, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, నాయకులు స్వామిరాజ్ పోచాగౌడ్, కృష్ణ, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

# వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ పర్యటన

నర్సాపూర్, జనవరి 31 : మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. బుధవారం నర్సాపూర్‌లోని 9వ వార్డు(చైతన్యపురి కాలనీ)లో పర్యటించి, ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, బీఆర్ఎస్ నేతలు భిక్షపతి, నగేశ్, ఆంజనేయులుగౌడ్, బాల్‌రెడ్డి ఉన్నారు.